సాక్షి విశాఖపట్నం


శనివారం । 29 । మార్చి । 2025



ఓటీటీల హవాలోనూ నాటకాలకు ప్రోత్సాహం IIలో



సన్‌రైజర్స్ వచ్చేశారు IIలో



న్యూస్‌రీల్

ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ ఫాస్టెస్ట్ హర్డిలర్ జ్యోతి



జాతీయ రికార్డు హోల్డర్ జ్యోతి

విశాఖ స్పోర్ట్స్: ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్1లో నగర క్రీడాకారిణి పారిస్ ఒలింపియన్ జ్యోతి ఎర్రాజీ మరోసారి ఫాస్టెస్ వుమెన్ హర్డిలర్‌గా నిలిచింది. బెంగళూర్‌లోని భారత క్రీడాసంస్థ ఎస్ఎస్ఎస్‌సీలో శుక్రవారం జరిగిన వుమెన్ హర్డిల్స్ 100 మీటర్ల ఫైనల్‌లో జ్యోతి ఎర్రాజీ 13.07 సెకన్లలోనే పూర్తి చేసి విజేతగా నిలిచింది. భారత అథ్లెటిక్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రిలయెన్స్ ఫౌండేషన్‌కి చెందిన ప్రజ్ఞాన్ 13.44 సెకన్లలో, నందిని(తమిళనాడు) 13.78 సెకన్లలో పూర్తి చేసి వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జాతీయ రికార్డు సైతం 12.78 సెకన్లుగా జ్యోతి పేరిటే ఉంది. 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతిని చాలెంజ్ చేసిన నిత్య(తమిళనాడు), మౌమిత(రిలయెన్స్) అసలు ప్రారంభంలోనే హాజరుకాక డీఎన్ఎస్‌గా మిగిలిపోయారు. 200 మీటర్ల పరుగులోనూ జ్యోతి 23.36 సెకన్లలో హీట్ పూర్తిచేసి ఫైనల్స్‌కు చేరింది.

ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

మహారాణిపేట: శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉగాది వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆదివారం ఉగాది వేడుకలను సిరిపురం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కవి సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. దేవదాయ శాఖ, సింహాచలం దేవస్థానం అధికారులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌వో భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్డీవో శ్రీ లేఖ, సంగీత్ మహాదూర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఎంకే శ్రీనివాస్

విశాఖ లీగల్ : ప్రతిష్టాత్మకమైన విశాఖ న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది ఎం.కె.శ్రీనివాస్ అధ్యక్షుడిగా , ప్రధాన కార్యదర్శిగా ఎల్‌పీ నాయుడు, ఉపాధ్యక్షుడిగా చింతపల్లి ఆనంద కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల అధికారి, ప్రముఖ న్యాయవాది జీఎం రెడ్డి ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో 2,958 మందికి గానూ 2,358 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. శుక్రవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. 6 గంటల నుంచి ఓటింగ్ లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఫలితాలను ఎన్నికల అధికారి జి.ఎం.రెడ్డి శుక్రవారం రాత్రి ప్రకటించారు. శ్రీనివాస్ విజయం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బెవర సత్యనారాయణ, కార్యదర్శి నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

పోలీస్ శాఖలో 11 మందికి పదోన్నతులు



పదోన్నతి పొందిన సిబ్బందితో సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖ సిటీ: నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11 మంది సిబ్బంది పదోన్నతులు లభించాయి. నలుగురు హెచ్‌సీలు ఏఎస్ఐలుగా, ఒక మహిళా కానిస్టేబుల్ హెచ్‌సీగా, ఐదుగురు కానిస్టేబుళ్లు హెచ్‌సీలుగా, ఒక ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందారు. వీరికి శుక్రవారం పోలీస్ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పోస్టింగ్ ఆర్డర్లు అందజేసి సన్మానించారు.

ఆక్రమిత భూములకు అడ్డగోలు రోడ్డు



ఇక్కడ ఏదైనా 'అనిత'ర సాధ్యం

- ఏకంగా రూ. 1.77 కోట్లతో రోడ్ల నిర్మాణం రొయ్యల సాగు పేరుతో రైతుల నుంచి లీజుకు..
- అబద్ధాలు చెప్పి ఆపై రైతుల పొలాలు కబ్జా ఈ ఆక్రమిత భూముల్లో పంటల సాగు
- వీటి కోసం కొత్త రోడ్డు ఏర్పాటు హోం మంత్రి అనిత అనుచరుల ఇష్టారాజ్యం



ఈ ఫొటోలో కనిపిస్తున్న రోడ్డు...ఏ ఊరుకు వెళ్లేది కాదు. దర్గా పేదలకు చెందిన భూములను ఆక్రమించి పంటలు సాగవుతున్న పొలాలకు వెళ్లేలా నిర్మిస్తున్నారు. ఉప్పరాపల్లి నుంచి వెంకటాపురం గ్రామానికి రూ.90 లక్షలతో రోడ్డు నిర్మిస్తున్నట్టు ప్రకటించారు. ఈ పనులను వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్నారు. విచిత్రంగా ఈ రోడ్డు పరిధిలో ఏ ఊరూ లేదు... జనమూ లేరు. కేవలం టీడీపీ నేతలు ఆక్రమించి సాగు చేస్తున్న పొలాల కోసం మాత్రమే నిర్మిస్తున్నారు.



ఇది మరో రోడ్డు. రూ. 87.27 లక్షలతో వెంకటాపురం పరిధి నుంచి బంగారమ్మ పాలెం వరకు నిర్మిస్తున్నట్టు ఫలకం ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు కోసం కూడా ఉపాధి హామీ నిధులను వెచ్చిస్తున్నారు. అయితే, విచిత్రంగా ఈ రోడ్డు కూడా బంగారమ్మపాలెం వరకూ ఏర్పాటు చేస్తున్నది కాదు. కేవలం ఆ ఊరు పేరుతో టీడీపీ నేతలు సాగు చేస్తున్న పొలాల కోసం నిర్మిస్తున్నది కావడం గమనార్హం.

ఈ విచిత్రాలు హోం మంత్రి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ .రాయవరం మండలంలో వెలుగు చూశాయి. ఈ రోడ్లను అధికార తెలుగుదేశం పార్టీ మండల నేత, మంత్రి అనుచరుడు ఆక్రమించిన భూములకు వెళ్లేందుకు వేస్తుండటం విమర్శలపాలవుతోంది. హోం మంత్రి నియోజకవర్గంలో రహదారులు ఛిద్రంగా ఉన్నాయి. ప్రజలు కనీసం నడవలేని స్థితిలో ఉంటే..టీడీపీ నేతలు సాగు చేస్తున్న పంట పొలాలు, రొయ్యల చెరువులకు వెళ్లేందుకు మాత్రం లక్షల్లో ఖర్చు చేసి రోడ్లు ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. ఇందుకోసం డ్వామా అధికారులు సైతం కళ్లు మూసుకుని నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ విధంగా ప్రైవేటు వ్యక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ రోడ్లకు అయ్యే వ్యయాన్ని ఆయా వ్యక్తుల నుంచే వసూలు చేయాలనే డిమాండ్ స్థానిక ప్రజల నుంచి వినిపిస్తోంది.

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

దర్గాగా ఆక్రమణ... ఆపై అధికారిక రోడ్డు

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలంలోని వాకపాడు రెవెన్యూ పరిధిలో 73, 74, 75, 77, 78, 344, 345, 346, 347, 348, 351, 352, 353, 354, 435, 438, 439, 441, 442, 443, 445 సర్వే నంబర్లకు చెందిన సుమారు 103 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములకు దాదాపు సుమారు 30 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇదే గ్రామాలకు చెందిన పలువురు రైతుల పేరుతో డీ-ఫారం పట్టాలు మంజూరు చేసింది. అప్పటినుంచి సదరు రైతులు ఈ భూములను సాగుచేసుకుంటున్నారు. ఈ భూములపై కన్నేసిన స్థానిక టీడీపీ నేత...రొయ్యల చెరువుల పేరుతో చేజిక్కించుకునేందుకు స్కెచ్ వేశారు. ఆక్వా సాగు చేసి వచ్చిన లాభాల్లో మీకు వాటాలు పంచుతానంటూ 'అబద్ధాలు' చెప్పి పదేళ్ల క్రితం సదరు టీడీపీ నేత లీజుకు తీసుకున్నారు. పేదలైన వీరంతా అతనికి లీజుకు ఇచ్చారు. దీన్ని ఆసరాగా తీసుకుని 103 ఎకరాల ప్రభుత్వ భూములను 2012 ఏప్రిల్ 10వ తేదీన 42 సబ్ డివిజన్లుగా విభజించి ఈ ప్రాంతానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి జగన్‌మోహన్‌రావు తండ్రి వీరభద్రరావును తెరమీదకు తీసుకు వచ్చి అతని పేరున మ్యూటేషన్ (వెబ్‌ల్యాండ్‌లో) నమోదు చేశారు. ఈ 42 సబ్‌డివిజన్లకు 42 ఖాతా నంబర్లు ఇచ్చారు. సదరు రైతులు తమకు లీజు మొత్తం ఇవ్వాలని లేదంటే భూములు వెనక్కి ఇవ్వాలని కోరుతున్నారు. అసలు మీ భూములు ఎక్కడ అని ఎదురు ప్రశ్నించడంతో రైతులు గొల్లుమంటున్నారు. అంతేకాకుండా తిరిగి ఇప్పుడు మంత్రి పేరు చెప్పి బెదిరించి కేసులు కూడా పెట్టిస్తున్నారు. పదేళ్లుగా వరి సాగు చేస్తూ... ఏటా 3 వేల బస్తాల ధాన్యం పండిస్తున్నారు. తమకు మాత్రం ఒక్క గింజ కూడా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. దళితులకు చెందిన ఈ భూములు ఉన్న ప్రాంతాలకు పక్కనే ఆక్వా సాగు జరుగుతోంది. ఆక్వా సాగుకు అవకాశం ఉన్న భూములు కావడంతో మార్కెట్లో ధర కూడా బాగానే ఉంది. 103 ఎకరాల ఈ భూమి విలువ రూ.50 కోట్ల మేరకు ఉంటుందని తెలుస్తోంది. సదరు టీడీపీ నేత సాగు చేస్తున్న పంట పొలాలతోపాటు పక్కనే ఇతర నేతలు ఏర్పాటు చేసిన రొయ్యల చెరువులకు వెళ్లేందుకు మాత్రమే ఈ రోడ్లను అభివృద్ధి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



గ్రావెల్ తరలింపు

ఇక ఈ రోడ్డు నిర్మాణ పనులను కూడా మంత్రి అనుచరులే చేపడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో ఉపయోగించే గ్రావెల్ మొత్తాన్ని అక్రమంగా తరలించారనే ఆరోపణలున్నాయి. ఈ నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న వాహనాలు కూడా సదరు పార్టీ మండల నేతకు చెందినవే. అక్కడ ఉన్న మట్టిని తన ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలించిన రోడ్డు నిర్మాణ పనుల్లో ఉపయోగించారు.

అక్రమ భూముల్లో రొయ్యల సాగు

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ .రాయవరం మండలంలో ఇష్టారాజ్యంగా రొయ్యలు, చేపల చెరువులను ఏర్పాటు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఏకంగా ప్రభుత్వ భూముల్లోనే రొయ్యల చెరువుల సాగు జరుగుతోంది. ఈ భూములన్నీ గతంలో అనిత ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆమె పేరుతో అనుచరులు ఆక్రమించుకున్నవి కావడం గమనార్హం. ఇప్పుడు అదే భూముల్లో ఏకంగా రొయ్యల చెరువులను తవ్వేస్తున్నారు. ఇందుకోసం మత్స్యశాఖ నుంచి ఎటువంటి అనుమతులు ఉండటం లేదు. పైగా ఏర్పాటు చేస్తున్నవన్నీ పేద దళితుల నుంచి ఆక్రమించుకున్న భూములు, ప్రభుత్వ భూములే ఉంటున్నాయి. అయినప్పటికీ అటువైపుగా రెవెన్యూ యంత్రాంగం కానీ, మత్స్యశాఖ అధికారులు కానీ కన్నెత్తి చూడటం లేదు. వీటిపై ఎవరైనా స్థానిక నేతలు, ప్రజలు ఫిర్యాదు చేస్తే వారికి బెదిరింపులు వస్తున్నాయి. మీ అంతు చూస్తామని బెదిరించడంతో పాటు తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక మిన్నకుండిపోతున్నారు. మరి కొందరు మాత్రం నేరుగా అమరావతికి వెళ్లి మరీ ఫిర్యాదు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం ఉండటం లేదు.

విశాఖను అగ్రస్థానంలో నిలపాలి



మాట్లాడుతున్న కలెక్టర్ హరేందిర ప్రసాద్

మహారాణిపేట: స్వర్ణాంధ్ర సాకారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అధికారులు సమష్టి కృషితో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సూచించారు. ఈ నెల 25, 26వ తేదీల్లో మూడో విడత కలెక్టర్ల సదస్సు అంశాలను శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులకు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర -2047 విజన్ ప్లాన్, విశాఖ 2025-29 ప్లాన్ ప్రాతిపదికగా ముందుకు సాగాలని అధికారులను పేర్కొన్నారు.

లక్ష్యాలు చేరుకోవాలి: పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా కొత్త ప్రాజెక్టులు చేపట్టాలని, కొత్త హోటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రుషికొండ, గంభీరంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ కాంప్లెక్సులు నిర్మించాలని సూచించారు.

ఆరు నెలల్లో మెట్రో భూసేకరణకు చర్యలు

విశాఖలో చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టు అవసరాల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు ఆరు నెలల్లో మొదటి దశ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నుంచి అనుసంధానమయ్యే రోడ్ల అభివృద్ధికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు మహా బడ్జెట్

- సమావేశంపై సందిగ్ధత
- కోరానికి సరిపడే సభ్యులు హాజరవుతారా?
- అందరి దృష్టి జీవీఎంసీ వైపే..



డాబాగార్డెన్స్: జీవీఎంసీ 2025-26 ప్రత్యేక బడ్జెట్ సమావేశం శనివారం నిర్వహించనున్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం సాగనుంది. ఈ వార్షిక బడ్జెట్‌ను జీవీఎంసీ స్థాయి సంఘం ఆమోద ముద్ర డిసెంబర్‌లో వేసింది. 2025-26 వార్షిక బడ్జెట్ ప్రారంభపు నిల్వ రూ.482.26 కోట్లు, అన్ని పద్దుల కింద జమలు రూ.427.96 కోట్లు, ప్రారంభపు నిల్వతో కలిపి మొత్తం జమలు రూ.476.18 కోట్లు, అన్ని పద్దుల కింద ఖర్చులు రూ.460.14 కోట్లు. ముగింపు నిల్వగా రూ.16.04 కోట్లుగా చూపారు.

ఇదిలా ఉండగా బడ్జెట్ ఆమోదం పొందుతుందా? లేదా? అనేది తర్జన భర్జనలు సాగుతున్నాయి. ఓ వైపు మేయర్‌పై అవిశ్వాసం పెడతామంటూ సంఖ్యా బలం లేనప్పటికీ కూటమి కార్పొరేటర్లు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వైఎస్సార్ సీపీకి చెందిన కొంత మంది కార్పొరేటర్లను ప్రలోభాలు పెట్టి లొంగదీసుకున్నారు. వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు కార్పొరేటర్లు బడ్జెట్ సమావేశానికి వస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా ఉంది.

కోరం ఉండాల్సిందే..

బడ్జెట్ ఆమోదం పొందాలంటే మూడో వంతు సభ్యులు హాజరు కావాలి. అంటే 34 మంది సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలి.

16,17,19 తేదీలో అవిశ్వాసం?

ఇదిలా ఉండగా మేయర్ పీఠం దక్కించుకునేందుకు కూటమి నేతలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. నేరుగా కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్‌కు వారం రోజుల క్రితం అవిశ్వాసం కోరుతూ వినతి పత్రం అందజేశారు. వచ్చే నెల 16, 17, 19 తేదీల్లో అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం.

అవిశ్వాసంపై యాదవుల్లో లుకలుకలు

యాదవ సామాజిక వర్గానికి చెందిన మేయర్ హరి వెంకటకుమారిపై అవిశ్వాసానికి కూటమి నేతలు ప్రయత్నిస్తుండడంతో యాదవ కార్పొరేటర్లలో లుకలుకలు ప్రారంభమయ్యాయి. యాదవ కులానికి చెందిన మేయర్‌ను కాదని ఇంకెవరికైనా మేయర్ పదవి ఇస్తే..ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. అంతేగాక పలువురు టీడీపీకి చెందిన యాదవ కార్పొరేటర్లు మేయర్‌గా హరి వెంకటకుమారినే కోరుకుంటున్నట్టు సమాచారం.

దేశ విద్యుత్ రంగానికి ఎన్టీపీసీ వెన్నెముక

కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్



కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ

పరవాడ: దేశ విద్యుత్ రంగానికి ఎన్టీపీసీ వెన్నెముకగా నిలుస్తోందని కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అన్నారు. సింహాద్రి ఎన్టీపీసీని కేంద్ర మంత్రి శుక్రవారం సందర్శించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ, అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఏక్ పెడ్ మా కే నామ్ థీమ్‌తో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంస్థలోని కంట్రోల్ రూమ్‌ను సందర్శించి అక్కడి విధులు నిర్వహిస్తున్న యువ ఇంజినీర్లతో సంభాషించారు. తర్వాత సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. అక్కడి నుంచి 25 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌లను సందర్శించారు. మంత్రి నాయక్ మాట్లాడుతూ లక్షలాది మందికి నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్న ఎన్టీపీసీకి సింహాద్రి యూనిట్ ఎంతో దోహదపడుతోందన్నారు. 2070 నాటికి నికర జీరో ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎన్టీపీసీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

చిన్ని చిన్నీ.. నేనేలే నీకన్నీ

చిన్ని చిన్నీ నేనేలే నీకన్నీ..నిను మరిపిస్తానే మాయేదో పన్ని..కన్నీ కన్నీ నీ వేషాలింకెన్ని..అవి మురిపిస్తాయే నాలో లోకాన్ని..అంటూ తమ పిల్లలపై ప్రేమ కురిపిస్తున్నాయి మూగజీవాలు. ఇందిరాగాంధీ జూ పార్కులో పలు జాతులకు చెందిన జంతువులు పిల్లలకు జన్మనిచ్చాయి. ఇవన్నీ రోజూ సందడి చేస్తున్నాయి. ఇటీవల ఓ ఆడ అడవి దున్న ఒక పిల్లకు జన్మనిచ్చింది. రెండు నెలల క్రితం నాలుగు ఆడ అడవి కుక్కలకు 14 పిల్లలు పుట్టాయి. ఆయా జాతుల పిల్లలు ఆరోగ్యంతో ఉన్నట్లు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు.



పిల్లలకు పాలిస్తున్న అడవి కుక్క

వాటిని జూ వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, యానిమల్ కీపర్లు సంరక్షిస్తున్నారు.

- ఆరిలోవ



జూలో అడవి దున్నతో ..



పిల్లను నోటితో పట్టుకొని వేరే చోటుకు చేర్చుతున్న అడవి కుక్క

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడేది వైఎస్సార్ సీపీయే..



మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కేకే రాజు

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ స్టాండ్ ఎప్పుడూ ఒక్కటే..అది విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకించడమేనని విశాఖ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతోందని..వాటిని వైస్సార్‌సీపీ అడ్డుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాయిపురెడ్డి అనిల్ ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకే రాజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి,పార్టీ ముఖ్యనాయకులు రవి రెడ్డి, మొల్లి అప్పారావు..వైఎస్సార్‌టీయూసీ భీశెట్టి భూపతి, గుంట సుందరం , సన్నీ, బుజ్జి, కోలా శివ, బాలకృష్ణ, నరసింహ మూర్తి, సూర్య పాల్ పాల్గొన్నారు.

1న టెన్త్ సోషల్ పరీక్ష

విశాఖ విద్య: ఏప్రిల్ 1న పదో తరగతి సోషల్ పరీక్ష నిర్వహించనున్నట్లు డీఈవో ఎస్. ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ పండుగను ఈ నెల 31న జరుపుకునేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున, ఆ రోజు నిర్వహించాల్సిన పరీక్షను వచ్చేనె 1న నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దీనిని గమనించాలన్నారు.

నేడు విశాఖకు శాప్ ఛైర్మన్

విశాఖ స్పోర్ట్స్ : రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ రవినాయుడు శనివారం విశాఖ రానున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా తిరుపతి నుంచి మధ్యాహ్నం విశాఖ చేరుకోనున్నారు. కొమ్మాదిలోని పారాస్పోర్ట్స్ శిక్షణ సెంటరుకు కేటాయించిన స్థలాన్ని, సాయంత్రం క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించనున్నారు. ఆదివారం పాండురంగాపురంలోని డీఎస్ఏ ఇండోర్ హాల్‌ను సందర్శిస్తారు. గోపాలపట్నంలోని ఇండోర్ హాల్‌ను పరిశీలిస్తరు. అనంతరం వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడే సన్‌రైజర్స్ హైదరాబాద్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించనున్నారు. సోమవారం విజయవాడకు వెళతారు.

పలు రైళ్లకు అదనపు కోచ్‌లు

తాటిచెట్లపాలెం: పలు రైళ్లకు తాత్కాలిక పద్ధతిలో అదనపు కోచ్‌లు జత చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ –గుణుపూర్–విశాఖ (58506/58505) పాసింజర్‌కు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 30 వరకు ఒక స్లీపర్ క్లాస్ కోచ్, విశాఖపట్నం–కిరండూల్(58501) పాసింజర్‌కు ఏప్రిల్ 12 నుంచి 30 వరకు, కిరండూల్–విశాఖపట్నం(58502) పాసింజర్‌కు ఏప్రిల్ 13 నుంచి మే 1 వరకు ఒక స్లీపర్ క్లాస్ కోచ్‌ను జత చేస్తున్నారు. సంబల్‌పూర్–నాందేడ్(20809) ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 4 నుంచి 28 వరకు, నాందేడ్-సంబల్‌పూర్ (20810) ఎక్స్‌ప్రెస్‌కు ఏప్రిల్ 5 నుంచి 29 వరకు థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్‌లను జత చేస్తున్నట్లు డీసీఎం తెలిపారు.

BFO BEST FESTIVAL OFFERS 2025

ఉగాది కలెక్షన్స్
అత్యద్భుతమైన వివాహ వేడుక వస్త్రాలకు నిలయం
JSR SILKS
జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం

INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY
RAMPACHODAVARAM, ASR DISTRICT-533288.
E-PROCUREMENT TENDER NOTICE
Rc.No.A3/ITDA/30/VDVK/2025, dated 29-03-2025.
Online tenders are invited for supplying of Cashew Machinery equipment to the VDVKS in Rampachodavaram Division with an estimated amount of Rs.85,00,000/- approximately through http://tender.apeprocurement.gov.in. Download date of tender schedule is 29-03-2025 - 10.30 AM to 11-04-2025 - 1.00 PM. Interested tenderers should submit their tenders through online before the tender closing date 11-04-2025 3.00 PM. Tender opening date 17-04-2025 - 11.00 AM. All terms and conditions mentioned in Tender documents. Pre-bid meeting / clarification session will be conducted on 01-04-2025 at 3.00 PM at ITDA Meeting Hall.
Sd/- Katta Simhachalam, IAS., Project Officer, ITDA, Rampachodavaram.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, ..., విశాఖపట్నం-530002.
(రూల్ 8(1) మాదిరి) **భౌతిక స్వాధీనత ప్రకటన**
(SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనత కొరకు)
రుణ ఖాతా నెం. MRNPTTF2103160004
[illegible]
తేది: 25-03-2025 & 26-03-2025. ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
[illegible]
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సన్‌రైజర్స్ వచ్చేశారు



- నేడు స్టేడియంలో ప్రాక్టీస్
- రేపు డీసీతో మ్యాచ్

విశాఖ స్పోర్ట్స్/గోపాలపట్నం: వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఈ నెల 30న ఢిల్లీ క్యాపిటల్స్(డీసీ)తో జరిగే మ్యాచ్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్టు శుక్రవారం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన జట్టుకు క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జట్టు రాడిసన్ బ్లూ రిసార్ట్‌కు చేరుకుంది. కెప్టెన్ పాట్ కమిన్స్, కోచ్ డేనియల్ వెటోరి, ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, టాప్-ఆర్డర్ బ్యాటర్ ఇషాన్, స్థానిక ఆటగాడు నితీష్ కుమార్, బౌలర్లు షమీ, సిమ్రంజిత్ సింగ్, జంపా, హర్షల్ పటేల్ తదితరులు విశాఖ చేరుకున్నారు. ఎస్‌ఆర్‌హెచ్ శనివారం స్టేడియంలో ప్రాక్టీస్ చేయనుంది. స్పిన్నర్ ఆడమ్ జంపా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. డే-నైట్ మ్యాచ్‌గా మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుండగా.. సొంతగడ్డపై జరిగిన గత మ్యాచ్‌లో ఓటమి పాలైన సన్‌రైజర్స్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలని చూస్తోంది.

అన్న మందలింపు.. తమ్ముడు ఆత్మహత్య



ప్రతాప్

సీతమ్మధార: అన్న మందలించినందుకు తమ్ముడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన ఫోర్తుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. అక్కయ్యపాలెం నందగిరికాలనీలోని సాయి నివాస్‌లో ప్రతాప్ (20) తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. సత్యం జంక్షన్ వద్ద ఉన్న వరల్డ్ ఫస్ట్ కొరియర్‌లో పనిచేస్తున్నాడు. మద్యం, సిగరెట్ అలవాటు ఉంది. గురువారం రాత్రి కుటుంబసభ్యులందరూ కలిసి భోజనం చేస్తున్నారు. ప్రతాప్ అప్పటికే మద్యం సేవించి ఉన్నాడు. ఈ క్రమంలో అతని అన్నయ్య దీపక్ కుమార్ మాట్లాడుతూ 'నీకు జీతం రూ.11 వేలు వస్తోంది. గీతం కాలేజీలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగం చూశాను. అక్కడ జాయిన్ అవ్వాలి' అని సూచించాడు. తర్వాత జరిగిన చర్చతో ఆగ్రహించిన ప్రతాప్ భోజనం మధ్యలో లేచి, ఇంట్లోని అద్దాన్ని పగలకొట్టి తన గదిలోకి వెళ్లిపోయాడు. తెల్లవారుజామున తల్లి గది తలుపు కొట్టింది. ఎంతకీ తీయకపోవడంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ నుంచి చూసే సరికి ప్రతాప్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని విగత జీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఫోర్త్‌టౌన్ ఎస్‌ఐ ఎ.లక్ష్మణుడు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గర్భం దాల్చగానే ముఖం చాటేసిన ప్రేమికుడు

- పోలీసులను ఆశ్రయించిన యువతి

మల్కాపురం: మూడేళ్లుగా ఓ యువతిని ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించిన ఓ యువకుడు.. ఆ యువతి గర్భం దాల్చగానే ముఖం చాటేశాడు. మోసపోయానని గ్రహించిన ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఈ కేసుకు సంబంధించి మల్కాపురం సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాలివి. ప్రవీణ్ అనే 24 ఏళ్ల యువకుడు 40వ వార్డు ఏకేసీ కాలనీలోని తన అక్క వద్ద మూడేళ్ల నుంచి నివాసం ఉంటున్నాడు. ప్రవీణ్ ఉంటున్న ఇంటికి సమీపంలో 19 ఏళ్ల వయసు గల ఓ యువతి తన తల్లిదండ్రులతో కలిసి ఉంటోంది. ఆ యువతితో మొదట పరిచయం ఏర్పరచుకున్న ప్రవీణ్, అనంతరం ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. దీంతో ఆ యువకుడి మాటలను నమ్మిన యువతి అతడితో బయటకు వెళ్లడం, వారిద్దరూ శారీరకంగా కలవడం వంటివి జరిగాయి. ఈ క్రమంలో ఆ యువతి మూడు నెలల గర్భం దాల్చడంతో.. తనను ఇప్పుడైనా పెళ్లి చేసుకోవాలని ప్రవీణ్‌ను కోరింది. దీంతో అతడు నిరాకరించడంతో, న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించింది. ప్రవీణ్‌ను పోలీసులు విచారించగా, అక్కడ కూడా పెళ్లికి నిరాకరించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.23,870 కోట్లతో జిల్లా అభివృద్ధి ప్రణాళిక



వార్షిక ఆర్థిక ప్రణాళికను విడుదల చేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అధికారులు

మహారాణిపేట: జిల్లా సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డు) 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్' (పీఎల్‌పీ)ని విడుదల చేసింది. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఇతర ముఖ్య అధికారులు శుక్రవారం జరిగిన జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(డీఐపీఈసీ) సమావేశం అనంతరం ఈ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాబార్డు డెవలప్‌మెంట్ మేనేజర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ రూ.23,870.62 కోట్లతో క్రెడిట్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈలు), పునరుత్పాదక ఇంధన వనరులు, ఎగుమతి వ్యాపారాలు, స్థిరమైన వ్యవసాయం వంటి రంగాలకు ప్రాధాన్యమిచ్చినట్లు వివరించారు. ఈ ప్రణాళికలో ఎంఎస్‌ఎంఈ రంగానికి అత్యధికంగా రూ.16,207.50 కోట్లు కేటాయించగా, ఎగుమతి ఆధారిత పరిశ్రమల కోసం రూ.612 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి రూ.300.74 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.3,368.99 కోట్లు, ఇతర అవసరాల కోసం రూ.3,384.38 కోట్లు కేటాయించినట్లు బసంత్ కుమార్ వెల్లడించారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, ఐలా సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్



లా కాలేజీలో మాక్ పార్లమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొన్న న్యాయ విద్యార్థులు

విశాఖ విద్య: యువతలో ప్రజాస్వామ్య విలువలు, న్యాయకత లక్షణాలను పెంపొందించే విధంగా యూత్ పార్లమెంట్ నిలుస్తుందని భారత ప్రభుత్వ విదేశీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ వై.ఉమాశంకర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో శుక్రవారం యువ సంసాద్(యూత్ పార్లమెంట్) జరిగింది. విద్యార్థులు అధికార ప్రతిపక్ష పార్టీల ఎంపీలుగా విడిపోయి.. ప్రస్తుత సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ వ్యవహారాలపై అవగాహన, భావ ప్రకటన నైపుణ్యాలు, వైవిధ్యమైన ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులకు అంతర్జాతీయంగా లభించే అవకాశాలపై అవగాహన కల్పించారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞానాన్ని నిజ జీవితంలో అన్వయించడానికి యూత్ పార్లమెంట్ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య విధానం, చట్టాల రూపకల్పన, బిల్లులు ప్రవేశపెట్టడం, విస్తృతమైన చర్చ తదితర విభిన్న అంశాలపై ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన ఏర్పడిందన్నారు. యూత్ పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ ఎల్.వి.కె ప్రసాద్, డాక్టర్ పల్లవి, న్యాయ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

66 మందికి కారుణ్య నియామకాలు



ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: అధికారులు కేటాయించిన విధులను క్రమశిక్షణతో నిర్వహించి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం 66 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

జీవీఎంసీ గిఫ్ట్ కూపన్ తిరస్కరణ

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదన సందర్భంగా ప్రతి కార్పొరేటర్, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీకి రూ.25 వేల విలువ గల సీఎంఆర్ షాపింగ్‌మాల్ కూపన్ ఇవ్వడాన్ని సీపీఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ కూపన్‌ను తిరస్కరించి జీవీఎంసీ అధికారులకు అందజేశారు. ప్రజల పన్నుల చెల్లింపు ద్వారా వచ్చిన ఆదాయంలో రూ.48 లక్షలను కూపన్ల రూపంలో దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. మిగతా పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు కూడా కూపన్లను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.

VEHICLE FOR SALE

Vehicle no.	Make	Model
AP31TH6519	TATA LPT	2017
AP31TW3079	EICHER 10.95	2010
Contact: 9000600239		
AP16TJ5267	TATA LPT	2018
AP31TV3363	MARUTI SWIFT	2010
Contact: 9849981250		

SHRIRAM FINANCE LIMITED

అనుమానాస్పదస్థితిలో వృద్ధుడి మృతి

- హత్య కోణంలో కేసు దర్యాప్తు



ఘటనా స్థలంలో వివరాలు తెలుసుకుంటున్న ఎస్‌ఐ

మర్రిపాలెం: కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధుడు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలివి. బర్మాక్యాంప్ ఏఎస్‌నగర్‌లో నివాసం ఉంటున్న పందిరి హనుమంతరావు(63) అదే ప్రాంతంలో రాడ్ వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. అతనికి భార్య కృష్ణవేణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు ఐదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా.. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో హనుమంతరావు సమీపంలోని జై భారత్‌నగర్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. సిబ్బంది అక్కడికి చేరుకుని వృద్ధుడు అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు. తర్వాత కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ సమీర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్లూస్ టీమ్ సహాయంతో వివరాలు సేకరించి హత్య కోణంలో కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా మద్యం మత్తులో ఉన్న హనుమంతరావు తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు చెప్పారు. అదే ప్రాంతంలోని ఓ 80 ఏళ్ల మతి స్థిమితంలేని వృద్ధురాలి ఇంట్లోకి హనుమంతరావు చొరబడ్డాడు. అది గమనించిన స్థానికులు హనుమంతరావు కాళ్లు, చేతులను కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టడంతో అతడు మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలో ఎస్‌ఐ షేక్ సమీర్ కేసు దర్యాప్తు చేపట్టారు.

ఓటీటీల హవాలోనూ నాటకాలకు ప్రోత్సాహం

మద్దిలపాలెం: విశాఖ నగరం సాంస్కృతిక రాజధానిగా వెలుగొందుతోందని సీపీ శంఖ బ్రత బాగ్చి అన్నారు. మద్దిలపాలెంలోని కళాభారతిలో జరుగుతున్న లీడర్ జాతీయ నాటకోత్సవాల రెండో రోజు శుక్రవారం కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓటీటీల హవాలోనూ నాటకాలను ప్రోత్సహిస్తున్న రైటర్స్ అకాడమీని అభినందించారు. నాటకాలకు ప్రేక్షకుల ఆదరణ ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి 'సాల్ట్ ఆఫ్ లైఫ్' నాటకం అరుణాచల్ ప్రదేశ్‌లోని గిరిజనుల జీవితాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. కళాభారతి నిర్వాహకులు రాంబాబు, అధ్యక్షుడు ఎంఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 12 నుంచి 16 వరకు నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండో రోజు ప్రదర్శించిన 'ద సాల్ట్ ఆఫ్ లైఫ్' నాటకం సోదర బంధం ప్రాముఖ్యతను తెలియజేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని తానే గిరిజన కథల ఆధారంగా రూపొందిన ఈ నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. విక్కీ అద్భుతంగా దర్శకత్వం అందించారు. ప్రభుత్వ విప్ గణబాబు, నిర్వాహకులు నాంచారయ్య, చలసాని కృష్ణప్రసాద్, విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు.

భార్య హత్య.. భర్తకు జీవిత ఖైదు

తగరపువలస: వరకట్న వేధింపుల కారణంగా భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు పడింది. గాజువాకలోని 13వ అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి జి.షణ్ముఖరావు శుక్రవారం ఈ తీర్పును వెలువరించారు. నిందితుడు పాపాన సోమునాయుడు అలియాస్ భైరీడు తన భార్య సోమేశ్వరి అలియాస్ ధర్మావతిని 2012 ఫిబ్రవరి 10న దబ్బందలో కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేశాడు. ఈ ఘటనపై ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేశారు. తీవ్రంగా గాయపడిన సోమేశ్వరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, పోలీసులు భర్త సోమునాయుడుతో పాటు అతని తల్లిదండ్రులు రామునాయుడు,సింహాచలంను అరెస్ట్ చేశారు. ఈ కేసు లో విచారణ జరిపిన న్యాయస్థానం సోమునాయుడుకు జీవిత ఖైదుతో పాటు రూ.3 లక్షల జరిమానా విధించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.పావని, సీఎంఎస్ ఏఎస్‌ఐ కె.సత్యనారాయణ, కానిస్టేబుల్ ఎస్.ఈశ్వరరావులను న్యాయమూర్తి అభినందించారు.





సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

BUILDING FOR SALE
■ BUILDING FOR SALE: పెందుర్తి ప్రశాంతి నగర్ ఈస్ట్ రోడ్ లో శివాలయం Opp:ప్లే స్కూల్ పులగలపాలెం రోడ్, 0.7 కి.మీ. BSRTC రోడ్ 1.5 కి. మీ టు పెందుర్తి జంక్షన్ లో AARUSH RAJ ENCLAVE అపార్ట్‌మెంట్ (267+137 sq. YARDS ల్యాండ్)G+3 ఫ్లోర్స్, రోడ్, 3BHK-01, 2BHK-04, 7000Sft, 23Ft CC ROAD, కార్ పార్కింగ్–07, డెవలప్డ్ బిల్డింగ్ 2020–25, మార్బుల్, ఫ్లోర్ & టైల్స్ బోరు + మున్సిపల్ వాటర్, ప్రైస్ 3.5Cr. అప్పల రాజు. Ph: 9249227994 [SCA-25002381]

FLAT FOR SALE
■ ద్వారకానగర్ ప్రైమ్ లోకేషన్‌లో 3BHK 1650 Sft. & 2 BHK 850 Sft. Flats అమ్మకానికి కలవు. ఫోన్ : 85999 96668 [SCA25002377]

PLOT FOR SALE
■ అతి తక్కువ ధరలలో South Coast రైల్వే జోన్ పరిధి కొత్తవలస దగ్గర ఇంటిస్థలం వెంటనే రిజిస్ట్రేషన్ చేయబడును. ఫోన్ 70130 04270, 93969 72239. [V-2125]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర: 98484 88068/ 77992 23300 [V- 13197]

PASSPORT LOST
I, BATHINA SHANKAR, S/o (late) Bathina Gangayya, resident of Door No.14-15-36, Bapuji Colony, Banoji Thota, BC Road, Gajuwaka Visakhapatnam, Andhra Pradesh. I have lost my ORIGINAL PASSPORT bearing No: N2777767 while travelling from Banoji thota to Gajuwaka by walk on 16-03-2025. If found anyone may Please Contact Ph : 76808 68984

CHANGE OF NAME
I, VANAPALLI POLI RAJU, S/o Vanapalli Simhachalam (New Name), Previously called VANAPALLI RAJU (Old Name) 4-38/1/8 Sai Krishna Residency Flat 101 Green Garden, Ammavari temple, RR Venkatapuram,Gopalapatnam, Visakhapatnam - 530029, AP. Now Changed my name from VANAPALLI RAJU (Old name) to VANAPALLI POLI RAJU (New name). Hence forth I will be called as VANAPALLI POLI RAJU (New name) for all purpose.

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [SCA25002280]

Wanted

■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25–30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA 25002410]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు AGM - Accounts కావలెను. CA Qualified. Min 3 to 5years Experience. Contact: 9133399257 [G-384]

CHANGE OF NAME
I, FAIZUNNISA BEGUM, W/O AHMAD KHAN (New Name), Previously called FAIZUNNISA BAGAM (Old Name) 24-30-26 1st Floor Ambusarang Street, Old Post Office Visakhapatnam Andhra Pradesh 530001. Now Changed my name from FAIZUNNISA BAGAM (Old name) to FAIZUNNISA BEGUM (New name). Henceforth I will be called as FAIZUNNISA BEGUM (New name) for all purpose.

■ Wanted Exp. Teachers (2 + Yrs.) for 8th to 10th (Maths, Telugu, Hindi), LKG / UKG Mother Teacher, Primary (1-5) English & Maths - N.T. School, Akkayyapalem, Vizag-16. Call or Send Bio-Data to 99590 94720 / 93987 09459. Salary Based on Experienced & Knowledge. [V-2769]

■ Wanted Technicians (10th Or inter) from VIZAG for Maruti fire Services send resume 94404 77249, 94404 51249 marutifireservices@yahoo.co.in [SCA25002429]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం